

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 30 నవంబరు 2025 పేజీలు 8


## ఎన్నికలు పకడ్బందీగా చేపట్టాలి

- నామినేషన్ల స్క్రూటినీ ఏర్పాట్లు సిద్ధం చేసుకోండి
- పోలింగ్ ముందురోజు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి
- ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్, ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసిల్దారులు ఎంపీడీవోలతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న ఐదు మండలాలకు సంబంధించి నామినేషన్ల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ ఒకటో తేదీన అన్ని మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ఓటింగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన స్థలం, కంప్యూటర్లు, మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డిసెంబర్ 4వ తేదీన ఒ.పిఒలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొని సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌కు అవసరమైన ఫారం 14, ఫారం 17 శిక్షణ రోజు ఇచ్చే విధంగా చూడాలని సూచించారు. మొదటి విడతలో జరిగే ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ డిసెంబర్ 8వ తేదీన, రెండవ విడత వారికి డిసెంబర్ 12, మూడవ విడతకు డిసెంబర్ 14వ తేదీన సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోల్ అయ్యాక వాటిని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రం చేసి పోలీస్ కాపలా ఉండే విధంగా ఏతేసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందురోజు బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పోలింగ్ స్టేషన్లకు పంపించే విధంగా మండల కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు మండల స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ ఉపసంహరణ చేసుకునే అభ్యర్థుల నుంచి అనెక్సర్ – 1లో సంతకం తీసుకోవాలని, ఒకవేళ ఒక్కరే అభ్యర్థి పోటీలో మిగిలితే అభ్యర్థి నుండి అనెక్సర్ – 2 తీసుకోవాలని సూచించారు. ఓటరుకు సకాలంలో ఓటర్ స్లిప్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్ల జాబితా సిద్ధం చేసి ప్రిసైడింగ్ అధికారికి ముందుగానే అందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, పిడిడిఆర్డిఓ ఉమాదేవి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట గడ్డమీద దద్దరిల్లిన దీక్షా దివస్




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి .మక్తల్ మాజీ శాసనసభ్యులు, చిట్టెం రామ్ మోహన్ రెడ్డి కొడంగల్ మాజీ శాసనసభ్యులు ,పట్నం నరేందర్ రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులుగా మాట్లాడుతూ నవంబర్ 29, 2009 ఇది యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచితమైన రోజు కేసిఆరో చచ్చుడో తెలంగాణ వచ్చుడో " అని గర్జించి కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన రోజు14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సాకారమైన రోజు చావును సైతం లెక్క చేయకుండా కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు కారణంగా, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి మరెన్నో ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



ప్రకటన చేసింది 2004 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకొని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం వల్లనే 2004 నుంచి 2014 వరకు వందల మంది విద్యార్థులు, ఎంతో మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చింది. తొలిదశలో ఎంతో మంది పోరాడినా, మలిదశ ఉద్యమం చేపట్టి చావును సైతం లెక్క చేయకుండా

మిగతా 2లో

## అన్ని సర్పంచ్ స్థానాలు గెలిచి తీరాలి

- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలంలోని అన్ని సర్పంచ్ స్థానాలు గెలిచి తీరాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో తీసుకోవలసిన పద్ధతులు మొదలగు వాటి గురించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇదివరకు ఈ ప్రాంతానికి రెండు వందల కోట్ల అభివృద్ధి నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక కాబడిన వ్యక్తి ఎవరైనా కావచ్చు 20ఏళ్లు తాను చేసిన సేవ చెప్పుకునేటట్లు ఉండాలని గౌరవం పెరిగేటట్లు ఉండాలని సూచించారు. గ్రామాలలో మీరు చేసే సేవవలనే గౌరవం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు ఎవరైతే ఇబ్బందికి గురిచేస్తే వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆత్మకూరును పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు అలాగే ఈ ప్రాంతం నియోజకవర్గం కావాలంటే ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు అన్ని ఒకేవర్గానికి చెందిన వారైతే అది సులభమైతుంది కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో విజయం కోసం ఒకో గ్రామానికి మునిసిపాలిటీకి చెందిన వారిని ఇద్దరికీ బాధ్యత అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఆత్మకూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తామని బస్టాండ్ అభివృద్ధి పరస్థామని పట్టణంలో ఇండోర్ స్టేడియం కోసం నాలుగు కోట్లు ఇదివరకే మంజూరు చేయబడినది ఆయన తెలిపారు ఎవరు ఓడిపోదని ఓడిపోవడానికి గల కారణాలు చెప్పే పరిస్థితి రావద్దని సూచించారు. ఎవరు ఎలాంటి గ్రూపులో పెట్టుకోవద్దని అందరిదీ ఒకటే గ్రూప్‌గా ఉండాలని సూచించారు. మండలమనేది వ్యవస్థలని వీటిలో గ్రూపులు తగాదాలు ఉండరాదని సూచించారు. ఈ ప్రాంతానికి 20 మందితో కూడిన సభ్యులను ఎంపిక చేసి వారి ద్వారా గ్రామాలలో పోటీదారులను లెక్కల్లోకి తీసుకొని ఎంతమంది అయితే పోటీకి ముందుకు వస్తున్నారు వారిని అందరిని లెక్కలోకి తీసుకొని పరిశీలించి చివరిగా ఒకరిని ఎంపిక చేసే బాధ్యత కూడా వారిదే అని అన్నారు. అందరం కలిసికట్టుగా ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



**నవాబుపేట్ సూర్యన్యూస్:** పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో క్లస్టర్ 5నందు నవాబుపేట, యన్మన్‌గండ్ల, పల్లెగడ్డ, దయాపంతులపల్లిల గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల సమర్పిస్తున్న నామినేషన్ పత్రాల ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల దగ్గర గుంపులు గుంపులుగా ఉండరాదని, ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పకడ్బందీగా అమలు చేయాలని,

మిగతా 2లో

## నారాయణపేట గడ్డమీద దద్దరిల్లిన దీక్షా దివస్

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రాన్ని తీసుక రావడమే కాకుండా, పదేళ్ళ పాటు దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసిఆర్ యావత్తు నాలుగున్నర కోట్ల మంది ప్రజానికానికి తెలుసు.అలాంటి కేసిఆర్ ను ప్రతినిత్యం పూజించినా తప్పు లేదు. మళ్ళీ ఒక్కసారి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవాల్సిన అవసరం నెలకొందన్నారు తదుపరి ఉద్యమ నాయకులకు శాలువ, పూలమాలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామా కమిటీ సభ్యులు, యువ నాయకులు, పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, అధికారులు ఎన్నికల విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని, నామినేషన్ కేంద్రాల దగ్గర ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచనలు చేశారు. తదనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి, స్ట్రాంగ్ రూమ్ ను ఆమె పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఇన్చార్జి తహసిల్దార్ మురళి,డిటి సువర్ణ, ఎస్సై విక్రమ్, ఆర్ఐ గాయత్రి, ఆర్వో చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## చిన్న పాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఏకగ్రీవం : భూపని సవరన్న



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చిన్న పాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం భూపని సవరన్న అనే వారిని గ్రామ పెద్దలు అందరి సమక్షంలో, సమ్మతితో ఎన్నుకొని నేడు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, ప్రజలు అందరూ ఉన్నారు.

## కొండారెడ్డిపల్లి సర్పంచిగా వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



**వంగూరు సూర్య న్యూస్.** వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వెంకటయ్యను ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది. కొండారెడ్డిపల్లి సర్పంచి ఎస్సీ రిజర్వేషన్ రావడం సీఎం చిన్ననాటి మిత్రుడు వెంకటయ్య కు అవకాశం కల్పించడం పలువురు సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీకి సిద్ధం అయినప్పటికీ, సీఎం సొంత గ్రామం కావడంతో ఏకగ్రీవం చేయాలని ఉద్దేశంతో గ్రామ పెద్దల సమక్షంలో ఈ 15 మంది అభ్యర్థుల యొక్క పేర్లను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పోటీదారుల పేర్లలో ఒకరిని సీల్డ్ కవర్ ద్వారా ఎంపిక చేయడం అందరూ ఒప్పుకున్నారు. ఏకగ్రీవం చేయడం మరింత అభివృద్ధికి దోహదపడుతుందని ఉద్దేశంతో అందరు ముందుకు వచ్చిన సంఘటన చోటు చేసుకున్నది.

## సీసీ కుంటలో నేటి నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం

- నాలుగు నామినేషన్ కేంద్రాల ఏర్పాటు
- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో లక్ష్మీ నరసింహ




**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం చిన్న చింతకుంట మండలాన్ని రెండవ దశ ఎన్నికలను నిర్వహించాలని ప్రకటించింది. దీనిలో భాగంగా ఆదివారం నుంచి బుధవారం వరకు సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్ లు వెయ్యనున్నారు. ఈ నామినేషన్ లు వేసేందుకు గాను నాలుగు నామినేషన్ కేంద్రాలను కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. 1. లాల్ కోట నామినేషన్ కేంద్రంలో లాల్ కోట, పల్లమర్రి, బండర్ పల్లి, పర్దిపూర్, గోపియా నాయక్ తండా, 2. వడ్డేమాన్ నామినేషన్ కేంద్రంలో వడ్డేమాన్, చిన్న వడ్డేమాన్ ,ధమగ్నాపూర్, సీతారాంపేట, 3. చిన్న చింతకుంట నామినేషన్ కేంద్రంలో చిన్నచింతకుంట, ఎదులాపూర్, మద్దూర్, ఉంద్యాల ,4. అమ్మాపూర్ నామినేషన్ కేంద్రంలో అమ్మాపూర్ ,గూడూర్, కురుమూర్తి, అల్లిపూర్ గ్రామాలలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్లు వేయవచ్చని ఎంపీడీవో తెలిపారు. శనివారం ఆయా నామినేషన్ కేంద్రాలను ఎంపీడీవో పరిశీలించారు.

# స్థానిక సమరం... సిద్ధమైన యంత్రాంగం

- మండలంలో నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- 13 గ్రామపంచాయతీలు, 5 కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరణ



**ఆత్మకూరు / మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలో స్థానిక సమరం నీటి నుండి ప్రారంభం అవుతున్నది పల్లెల్లో ఎన్నికలు వేడి మొదలైంది జిల్లాలో మూడు విడతల్లో నిర్వహిస్తున్న ట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నారు ఆత్మకూరు మండలం రెండో విడతలలో నేటి నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనది. అందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ సిద్ధం చేశారు. 13 గ్రామ పంచాయతీలు, 118 వార్డులు, ఓటర్లు 19,766 పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాటు చేశారు మండలంలో కానాపురం గ్రామం ఇదివరకు గ్రామ పంచాయతీగా ఉండేది అయితే ఆత్మకూరు మున్సిపాలిటీ కావడంతో ఆ గ్రామం మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఆ గ్రామంలో సర్పంచ్ స్థలం కోల్పోయింది. మండలంలో ఏడు గ్రామ పంచాయతీలు 10 వార్డులు కలవు, ఏడు గ్రామ పంచాయతీలు 9 వార్డులు కలవు మిగతావి 8 వార్డులతో అన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలో గ్రామాలలో ఓటర్లు మొత్తం: పురుషులు 9893, స్త్రీలు 9872, మొత్తం 19766 ఓటర్లు ఉన్నారు.



●ఓటర్ జాబితా గ్రామాలలోని బిఎల్వోల దగ్గర అందుబాటులో ఉన్నదని, ఇటీవల వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఓటర్ జాబితా ఇవ్వడం జరిగింది.

– ఎమ్మార్వో ,షేక్ చాంద్ పాషా



●గ్రామాలలో ఎన్నికల సంఘం గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించాలని కేంద్రాలలో మౌలిక సదుపాయాలను గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది . ప్రతి కేంద్రం దగ్గర పోలింగ్ బూత్ నెంబర్ వేసి ఉండాలని సూచించడమైనది, అదేవిధంగా ఎవరికి ఎలాంటి సెలవులు లేవు.

– ఎంపీడీవో శ్రీపాద.



●మండలంలో ఆరు గ్రామాలను సమస్య ఆత్మకంగా గుర్తించడం జరిగింది. వీటిలో రేచింతల క్లిష్టమైనదిగా, పిన్నంచర్ల మూలమల్ల,జూరాల, తిప్పడంపల్లి గ్రామాలు సమస్య ఆత్మకంగా గుర్తించడం జరిగింది. తగినబందోబస్తు ఏర్పాటు చేయడమైనది.

– ఎస్సై ,జయన్న

## మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేసి దీక్ష పూనిన కేసీఆర్

- కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థి నేతలు




**సూర్య, వనపర్తి ప్రతినిధి :** 16ఏళ్ల క్రితం కేసీఆర్ మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేసి దీక్ష పూనిన రోజుకు గుర్తుగా, దీక్షా దివాస్ ను ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ అన్నారు.దీక్షా దివాస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని నిరంజన్ రెడ్డి నివాసంలో విద్యార్థులు, విద్యార్థి నాయకులచే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తామని తెలిపారు.కేసీఆర్ యావత్ తెలంగాణ లోకాన్ని జాగృతం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ప్రత్యేకరాష్టంను సాధించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాధవరావుపల్లె సునీల్, మంద రాము, చిట్యాల రాము, ప్రేమ్ కుమార్,వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కంచె రవి, నాగన్న యాదవ్, చంద్రశేఖర్, రామకృష్ణ, తోట శ్రీను పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 'దీక్షా దివస్' ఘనంగా నిర్వహణ

- నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం - ఉద్యమకారులకు సన్మానం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) చేపట్టిన చారిత్రాత్మక ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పిలుపు మేరకు శనివారం 'దీక్షా దివస్'ను నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. "తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో 2009, నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన దీర్ఘ నిరాహార దీక్షను ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. ??ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ నేతృత్వంలోని ఆ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గదర్శక శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి, స్వాభిమానానికి ప్రతీకగా చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని వారు ఉద్ఘాటించారు. ?ఈ 'దీక్షా దివస్' కార్యక్రమంలో మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి, నారాయణపేట మాజీ శాసనసభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ కీలక నేతలు పాల్గొన్నారు. ?మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ?ఈ సందర్భంగా, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న పోరాట యోధులను మాజీ శాసనసభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. ఊట్కూర్ మండలానికి చెందిన కృష్ణ మినన్, మాల కృష్ణయ్య, బోయిని అనంతప్ప, తిప్పిరెడ్డి, కే. కృష్ణయ్య వంటి నాయకులు ఉద్యమంలో అనేకసార్లు జైలు శిక్షలు అనుభవిస్తూ అడుగడుగునా భాగమయ్యారని నేతలు గుర్తు చేశారు. ?ఉద్యమకారుల త్యాగ స్ఫూర్తి, కేసీఆర్ పోరాట ధైర్యం, తెలంగాణ కోసం ప్రజల పోరాట సంకల్ప శక్తిఈ మూడు మహా శక్తులు ఏకమై సాధించిన విజయమే తెలంగాణ రాష్టం అని నేతలు స్పష్టం చేశారు. కేసీఆర్ దీక్ష వల్లే స్వరాష్ట్ర కల సాకారమైందని వారు పునరుద్ఘాటించారు.

## మరికల్ మండల నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు



**మరికల్ సూర్య న్యూస్:** మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు మరికల్ మండల ఎంపీడీవో పృథ్వీరాజ్ తెలిపారు. మరికల్ ఒకటవ కేంద్రం మరికల్ రెండవ కేంద్రం గ్రామాలు అప్పంపల్లి. ఇబ్రహీం పట్నం. పసుపుల. మరికల్ మూడవ కేంద్రం గ్రామాలు జిన్నారం. చిత్తనూర్. ఏక్లాస్ పూర్. మరికల్ నాల్గవ కేంద్రం గ్రామాలు తీలేరు. వెంకటపురం.పెద్ద చింతకుంట మరికల్ ఐదవ కేంద్రం గ్రామాలు మద్వార్. పల్లె గడ్డ. పూసలపాడు. రా కొండ. మరికల్ ఆరవ కేంద్రం గ్రామాలు కన్మనూరు. బుడ్డా గాని తాండ. ఎల్లిగండ్ల అభ్యర్థుల గ్రామాల కేంద్రాల్లో సరైన పత్రాలతో నామినేషన్లు వెయ్యాలని తెలిపారు.

# ఎన్నికలు సజావుగా జరగాలి

## - జిల్లా ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మొదట విడత జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరగాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల, తర్నికల్ క్లస్టర్లలో ఏర్పాటుచేసిన సర్పంచుల నామినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. సర్పంచులు, వార్డు సభ్యుల అభ్యర్థుల నుండి నామినేషన్‌లో ఎలాంటి పత్రాలు దాఖలు చేస్తున్నారు, అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు జరగాలని అధికారులకు ఆదేశించారు. ఆమె వెంట జిల్లా యువజన క్రీడా అధికారి సీతారాం నాయక్, ఎంపీడీవో వెంకట రాములు, తహసిల్దార్ ఇబ్రహీం, సూపరిండెంట్ యాదయ్య, తదితరులు ఉన్నారు.

# పూజా కార్యక్రమంలో డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** వరిదేల,కొల్లాపూర్ నందు కాంగ్రెస్ నాయకులు ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ శనివారం హనుమాన్ ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు ఆంజనేయ స్వామి ఆలయంలో నందు సత్యనారాయణ స్వామి వారి వ్రతములో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆంజనేయ స్వామిని దర్శించుకొని కొల్లాపూర్ ప్రాంత ప్రజలపై స్వామివారి దివ్యఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకున్నారు. అనంతరం పూజ కార్యక్రమము సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ప్రజా వైద్యులు "డాక్టర్ పగిడాల శ్రీనివాస్" ని శాలువాతో సత్కరించారు. వారితో పాటుగా డాక్టర్ పగిడాల సాయిధీరాజ్, ఆలయకమిటి చైర్మెన్ నరేందర్ రెడ్డి,మాజీవార్డు కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్,మాజీవార్డు కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై అవగాహన : డాక్టర్ జె, వివేకానంద



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోనినో వాయిస్ పాఠశాలలో లెట్స్‌సేవ్ లీవ్స్ టుగెదర్ కార్యక్రమంలో భాగంగా శనివారం డాక్టర్ జె, వివేకానంద సీపీఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అపస్మారక స్థితిలో పడిపోయి నప్పుడు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా డెమో చేసి వివరించారు. అదేవిధంగా సిపిఆర్ పై విద్యార్థులచే డెమో చేయించారు, ప్రాణ రక్షణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ వివేకానంద పేర్కొన్నారు, ప్రజలకు ఉపయోగపడే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ వివేకానంద ను పాఠశాల ఉపాధ్యాయులు శాలువతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# నేడు సక్షం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం

**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** దివ్యాంగుల కోసం పనిచేస్తున్న సక్షం అఖిలభారత సంస్థ, హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి, ఆధ్వర్యంలో ఈ నెల 30న నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘువేంద్ర గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండి 1 గంటల వరకు స్థానిక సిటిజన్స్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ .జయచంద్ర మోహన్, అతిథులుగా డాక్టర్ వై. గగన్, డాక్టర్ అక్షిత రెడ్డి,డాక్టర్ ప్రసాద్ శెట్టి పాల్గొంటారని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

## - బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య



**మక్తల్ సూర్యన్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త పనిచేయాలి అని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పట్టణ కేంద్రంలోని ఏఆర్ యం ఫంక్షన్ హాల్ లో బిజెపి మక్తల్ మండల మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానానికి పోటి చెయ్యాలి అని తెలిపారు,, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు మంజూరు అవుతాయని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానలలో బిజెపి అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొందాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, ప్రతాప్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, కుర్వ హనుమంతు, నారాయణ, మజ్జిగ సురేష్, ఉశేనప్ప, వన్నవాడ శ్రీకాంత్, సత్య శ్రీను, అశోక్ గౌడ్, శ్రీను వాసులు, తిమ్మప్ప, కుర్వ లింగం, బ్యాటిరి రాజు, రాజా గౌడ్, తిరుపతి వివిధ గ్రామాల బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచు పదవులను డబ్బు వేలంతో బలవంతపు ఏకగ్రీవాల మీద చర్యలు తీసుకోవాలి

## - నామినేషన్లు వేయనివ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**గద్వాల్ సూర్య న్యూస్ :** జోగులంబ గద్వాల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ పదవులను వేలం పాట పాడి డబ్బుతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, ప్రజా స్వామ్యాన్ని ఎన్నికలను ఉల్లంఘనకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నామినేషన్ వేసే యువతను బెదిరింపులకు పాల్పడే వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలనీ శనివారం గద్వాల జిల్లా కలెక్టర్ బీ,ఎం సంతోష్ కి భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ మాచర్ల ప్రకాష్ మరియు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు ఏదుల నాగరాజు కలిసి వినతిపత్రం అందజేశారు గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే విధంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని గ్రామాలలో డబ్బు మద్యం పంపిణీ చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఓటర్లకు డబ్బు, మద్యం, మాంసం పంపిణీ కాకుండా చూడాలని అదేవిధంగా ఎన్నికలు పూర్తి అయ్యేవరకు మద్యాన్ని బందు చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య, యేసు, ఆనంద్, పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషపై పట్టు సాధించే దిశగా ప్రతిభా పోటీలు

## - ఐజ మండలంలో ఈఎల్టీప కృషి






**ఐజ సూర్యన్యూస్:** ఐజ మండలంలో విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించడాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ఆంగ్ల ఉపాధ్యాయుల సంఘం (ఈఎల్టీఏ) చొరవ తీసుకుంది. ఈ కృషిలో భాగంగా ఐజ మండలం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మండల స్థాయి ప్రతిభా పోటీలను ఘనం గా నిర్వహించారు. ఈ పోటీలు ముఖ్యంగా జూనియర్స్ (6 నుండి 8 తరగతులు) మరియు సీనియర్స్ (9, 10 తరగతులు) విద్యార్థులను ఉద్దేశించి జరిగాయి.ఈ పోటీల్లో ప్రతిభా పరీక్ష (క్విజ్) మరియు ఉపన్యాస పోటీ వంటి అంశాలు ఉన్నాయి. మండలం లోని వివిధ పాఠశాలల నుంచి మొత్తం 22 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు దయాళ్, విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో చురుకుగా పాల్గొనడం వల్ల ఆంగ్ల భాషా నైపుణ్యాలను గణనీయంగా పెంచుకోవచ్చని, ఇది వారి భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారిలో సీనియర్స్ విభాగంలో ప్రతిభా పరీక్షలో (ఒలింపియాడ్) భూంపూర్ జడ్పీహెచ్ ఎస్ నుండి బి. సురేంద్ర, మరియు ఐజ బాలికల జడ్పీహెచ్ఎస్ నుండి జి. ఆనంద జ్యోతి ఉన్నారు. అలాగే ఉపన్యాస పోటీ (ఎడ్యు టాక్) విభాగంలో సీనియర్స్‌లో ఐజబాలికల జడ్పీహెచ్ ఎస్ నుండి సిద్రా, జూనియర్స్ విభాగంలో అదే పాఠశాల నుండి తస్లీం విజయం సాధించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఈఎల్టీఏ సమన్వయకర్త రాజేశ్వర్ రెడ్డితో పాటు ఆంగ్ల ఉపాధ్యాయులు భీమేశ్వర రెడ్డి, శ్రీధర చారి, గాండ్ల నర్సింహులు, జగదీష్, రామకృష్ణ, జయప్రద, ఇర్ఫానా ఫిర్దౌస్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈఎల్టీఏ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

# వృద్ధులు చిన్నారులకు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి

## - న్యాయమూర్తి సాయి మనోజ్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఆశ్రమం లో వృద్ధులు, చిన్నారులకు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని న్యాయమూర్తి సాయి మనోజ్ ఆదేశించారు. శనివారం నారాయణ పేట పట్టణంలోని బోరం బావి తగ్గారా ఉన్న వృద్ధాశ్ర మం, బాలసదనం ను ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి బి.సాయి మనోజ్ ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా అందబిరు హోమ్స్‌లో ఉన్నారాలేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. తదుపరి ఆరోగ్యసమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్‌లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి, పిల్లలకి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత, త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరులను, సీసీటీవీ పోటేగినిలను, మూమెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధిం చిన వాళ్ళకు అప్పచెపుతు న్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతిరోజు రోజు కూరగాయలు ఫ్రెష్‌గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్‌లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్,రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్‌గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్, ఫాన్స్ వర్కింగ్‌లో ఉన్నాయ అని చూసారు ఏలాంటి వస్తువులు తీసుకు న్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బదులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువులు ఆరాదీశారు. తదుపరి సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక అన్ని విధాల 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవా లని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ 15 వ విడత సామాజిక తనిఖీ



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నిర్వహించిన తనిఖీ వివరాలపై విశ్లేషించడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకత వకలు జరగకుండా చూసుకోవాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఉమాదేవి అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సుల్తాన్, అంబుష్ పర్సన్ సత్యనారాయణరెడ్డి, సోషల్ ఆడిట్ పీఎం అశోక్ కుమార్, ఎస్‌టిఎం అజయ్, ఎస్ఆర్పి స్వామి, క్వాలిటీ కంట్రోల్ అధికారి నాయుడు, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి విజయభాస్కర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సూచించారు. శనివారం ఆత్మకూరు పట్టణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసిన ప్రజలకు చేసిన పథకాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ పథకాల వైఫల్యాలను వివరించాలని సూచించారు. ఎవరు నిరాశ గురికాకుండా పట్టుదలతో ప్రయత్నం చేయాలని సూచించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, రేచింతల పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థులను గెలిపించండి



**గోపాలపేట సూర్య:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బిసి అభ్యర్థులను గెలిపించాలని బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు శనివారం ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు ఏదుల సర్పంచి అభ్యర్థి పరశురామ్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ సర్పంచ్ బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు హనుమంతు నాయకులు దేవర శివ మహేందర్ నాయుడు ధర్మేంద్ర సాగర్ రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అభ్యర్థుల ఎంపికలో తర్జనభర్జనలు

**లింగాల, సూర్య న్యూస్:** పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో నాయకులు తర్జనభర్జనలు పడుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్, బీజేపీ తమ మద్దతుదారులను రంగంలోకి దించేందుకు కసరత్తులను ముమ్మరం చేశారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతున్నా సర్పంచీలుగా తమ మద్దతుదారులను గెలిపించుకుని గ్రామాల్లో పట్టు సాధించాలని లక్ష్యంతో ఆయా పార్టీల నాయకులు పంచాయతీ పోరుకు సన్నాహాలు మొదలెట్టారు. గ్రామాల్లో ప్రధాన పార్టీలకు గట్టి మద్దతు ఉన్న గ్రామాలలో ఒకే అభ్యర్థిని రంగంలో ఉంచేందుకు ఆయా పార్టీల నాయకులు పావులు కదుపుతు గెలుపు గుర్రాల కోసం జల్లెడ పడుతున్నారు. నామినేషన్ల ఘట్టం దగ్గర పడుతుండటంతో గ్రామాలలో ఎన్నికల వాతావరణం వేడుక్కుతున్నది. రిజర్వేషన్లు, కులాల పరంగా ప్రత్యర్థి వర్గాల అభ్యర్థులకు దీటుగా తమ అభ్యర్థులను బరిలో దించాలని నిర్ణయించారు. సర్పంచ్ ఆశావాహ అభ్యర్థుల పూర్వపరాలు,బలబలాలు, వ్యక్తిగత చరిష్మా,సేవలపై ఆరాధిస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేసే కార్యకర్తలు అధికం కావడంతో అన్నీ పార్టీల నాయకులకు సవాల్ గా మారింది. కొన్నిగ్రామాలలో రెబల్ బెడదను తప్పించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తూ ఆయా పార్టీల నాయకులు గ్రామాలలో పర్యటిస్తున్నారు.

# మద్దిమడుగులో నేటి నుండి డిసెంబర్ నాలుగు వరకు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు





**పదర. సూర్య న్యూస్.** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నేటి నుండి డిసెంబర్ 4 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్మాణ అధికారి రంగాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ. ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు వచ్చే హనుమాన్ దీక్ష స్వాములకు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి హనుమాన్ దీక్ష స్వాములు. భక్తులు వేల సంఖ్యలో వస్తారని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా భక్తుల కోసం ఆర్టీసీ హైదరాబాద్. మహబూబ్నగర్. నాగర్ కర్నూల్. కల్వకుర్తి. కొల్లాపూర్. దేవరకొండ. నల్లగొండ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడుస్తాయని ఆయన తెలిపారు. ఆదివారం నాడు ఉదయం నిత్యర్చన విగ్నేశ్వర పూజ. యాగశాల ప్రవేశం. ఉష్ణ వాహన సేవ ఉంటుందని. సోమవారం నాడు విగ్నేశ్వర పూజ. రుద్ర హెూమం . రాత్రికి అశ్వవాహన సేవ ఉంటుందని ఆయన అన్నారు. మంగళవారం నాడు ఉదయం విగ్నేశ్వర పూజ. హనుమాన్ వ్రతం. బుధవారం నాడు ఉదయం విగ్నేశ్వర పూజ. రాత్రికి సీతారాముల కళ్యాణం. ఉంటుందని ఆయన అన్నారు. గురువారం నాడు ఉదయం గవ్వంతర పూజలు. 108 కలశములచే హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కార్య నిర్వాణ అధికారి రంగాచారి కోరారు.

# ప్రయాణికుల సౌకర్యాలు మెరుగు పర్చకపోతే బిజెపి ఆందోళన



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట ఆర్టీసి డిపో నుంచి ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరచాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్,మిర్చి వెంకటయ్య, శీల చంద్రశేఖర్ రెడ్డి, సత్య రఘుపాల్, సై దప్ప హెచ్చరించారు. శనివారం సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుణ్య క్షేత్రాలకు నడిపే బస్సులు ఇలా ప్రారంభిస్తారు అలా రద్దు చేస్తారని విమర్శించారు. కర్ణాటక బస్సులు నడుస్తుండ దంతో తెలంగాణ ఆదాయం కొల్లగొడుతున్నారని అన్నారు. అయినా ఆర్టీసి అధికారులకు పట్టడంలేదని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం ఆదాయం కోసం ఇంటర్ స్టేట్ పర్మిట్ తీసుకుని సైదాపూర్, యాడగిర్, రైచూర్, సెడం, గుల్బర్గా ప్రాంతాలకు బస్సులు నడపాలని కోరారు.అలాగే ప్రతి బస్టాండ్ అపరి శుభ్రంగా ఉన్నాయని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే డిపో ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

### - అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్




**ఆత్మకూరు /మేజర్ న్యూస్ :** రైతులు ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు. ఆత్మకూరు మండలంలోని జూరాల, దేవరపల్లి గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోడ్లపై ధాన్యం నిల్వ ఉంచడం పట్ల కేంద్రం నిర్వాహకులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, తక్షణమే ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరపల్లి పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం రవాణాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన మేరకు వాహనాలను పంపించాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, తక్షణమే ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. చివరగా ఆత్మకూరు మండలంలోని శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ (రైస్ మిల్లు)ను సందర్శించి, పీపీసీ కేంద్రాల నుండి వస్తున్న ధాన్యం దిగుమతి, రవాణా తీరును పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# శ్రీవాణి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ అభినందించిన జిల్లా విద్యాధికారి



**ఆత్మకూరు/ మేజర్న్యూస్:** శనివారం వనపర్తి జిల్లాకేంద్రంలో చిట్యాల శనివారం ఎంజేపీ గురుకుల పాఠశాలలో నిన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారి చేతుల మీదుగా ప్రారంభమైన 53వ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు ఇన్స్పైర్ అవార్డ్స్ 2025కు ఎంపికై బాల వైజ్ఞానిక ప్రదర్శనలో వారి రెండు ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగినది. శనివారం రోజున పాఠశాల నుండి శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు దాదాపు రెండు వందల మంది విద్యార్థులు నేడు ఈ ప్రదర్శన చూడడానికి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో కలిసి వైజ్ఞానిక ప్రదర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్స్పైర్ అవార్డుకు సెలెక్ట్ అయినందుకు మరియు తమ పాఠశాల ప్రాజెక్టులు,విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నందుకు పాఠశాల విద్యార్థులను వనపర్తి జిల్లా విద్యాధికారి డిఈఓ అబ్దుల్ ఘని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికపరంగా రోజురోజుకు ఆయనఅనేక మార్పులు వస్తున్నాయని, విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానాన్ని అందించి వారి సృజనాత్మకతకు పదును పెట్టాలని ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులను పాల్గొనేలా చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిన శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులను అభినందించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ లతా మరియు గంగాధర్ మరియు ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్, రుచి మేడం మరియు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సరస్వతి కే.తిరుపతి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాలజిల్లా గద్వాల మండల కేంద్రం లోని పరుమాల గ్రామంలో శనివారం కురువపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సరస్వతి కె.తిరుపతి నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామా అభివృద్ధి కోసం ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామా అభివృద్ధిని కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు. ముందుగా కురవపల్లి గ్రామ ప్రజలలు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న తిమ్మారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబగద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామిను శనివారం సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ముందుగా స్వయంభుగా కొలువైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు మంగళహారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ



**మల్దకల్ సూర్యన్యూస్:** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం గ్రామపంచాయతీలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు స్టేజ్ -1 గార్లకు నామినేషన్ కు సంబంధించిన సామాగ్రి ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల పరిశీలకురాలు



**కోస్గి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే కోస్గి, గుండుమాల్‌లలో నామినేషన్ల కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మీ పరిశీలించారు. శనివారం నాడు నామినేషన్ల ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. నామినేషన్ల దాఖలు కు శనివారం చివరి రోజు కావడంతో ఇంత వరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని అక్కడి అధికారులకు ఆమె అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థులతో మాట్లాడారు. నామినేషన్లకు అన్ని పత్రాలను జత పర్చి, తప్పులు లేకుండా దాఖలు చేయాలని, ఏమైనా సందేహం ఉంటే అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈసందర్భంగా అధికారి అబ్దుల్ ఖలీల్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

## ఘనంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు : మూలరాముల పూజలు









**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఉడిపి పలిమార్ పీఠాధిపతులు శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి, విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు హాజరై మూలరాముల పూజలు నిర్వహించారు. అంతకు ముందు విద్యా మాన్య వేద పాఠశాలను కావేరీ భాయ్ సేతు రామారావు స్మారకార్థం వారి కుమారుడు పట్వారి ప్రహ్లాద రావు పద్మావతి సొంత పట్టా స్థలంలో భవనం నిర్మించి రామ లక్ష్మణ సీత ఆంజనేయ స్వామి సమేతంగా, కృష్ణా రుక్మిణి పద్మావతి విగ్రహ దాతలచే సేకరించి స్వామీజీకి భవనం పూర్తిగా స్వాధీనపరచడం జరిగింది. విగ్రహ దాతలు మల్దకల్ పి.అరవిందరావు విజయమ్మ, గద్వాల గోవిందరావు సావిత్ర భాయ్ దంపతులు ఇవ్వడం జరిగింది. రమేష్ ఆచారి ఆధ్వర్యంలో దాతలచే సేకరించిన శిలా ప్రహరీ నిర్మాణానికి పశ్చిమ శిలా ద్వారం స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఒకసారి అరవిందరావు స్వగృహంలో శ్రీ మూలరాముల పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. స్వామీజీని దర్శించుకున్న ఎమ్మెల్యే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శ్రీ విద్యాదీశ స్వామిని దర్శించుకుని వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, దీరేంద్రదాస్, మధుసూదనా చారి, రమేష్, రవి, చంద్రశేఖర రావు, వెంకోబారావు, ముకుందరావు, అశోక్, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ఏర్పాటు

### - దీక్ష దివస్ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, డా.ఆంజనేయులు గౌడ్, బాసు హనుమంతు నాయుడు, బీఎస్.కేశవ్



**గద్వాల సూర్య న్యూస్ :** శనివారం గద్వాల పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, డా.ఆంజనేయులు గౌడ్, బిఎస్.కేశవ్‌తో కలిసి, బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. అంతక ముందు పార్టీ కార్యాలయ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో ప్రాణాలకు తెగించి కేసీఆర్ చేపట్టిన దీక్ష నవంబర్ 29 రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఉద్యమ నేతగా కేసీఆర్ తీసుకున్న గొప్ప నిర్ణయంతోనే రాష్ట్రం సాకారమైందని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ఉద్యమ సమయంలో అనేక బెదిరింపులు వచ్చినా వెనక్కి తగ్గకుండా పోరాటం చేశామని గుర్తు చేశారు. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి 14ఎఫ్‌కి వ్యతిరేకంగా ఉద్యోగులు పోరాటం చేస్తుంటే కేసీఆర్ పిలుపించుకొని మద్దతు తెలిపారన్నారు. 14ఎఫ్ రద్దు కోసం సిద్దిపేట సభలో ఏర్పాటు చేస్తే అక్కడే ఆమరణదీక్ష చేస్తామని కేసీఆర్ ప్రకటన చేశారన్నారు. తెలంగాణ ప్రకటన వచ్చే వరకు దీక్ష విరమణ చేయనని కేసీఆర్ చెప్పగా ప్రకటన వచ్చిన తర్వాత దీక్ష విరమణ చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడం మరుపురాని ఘట్టం అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.50 పింఛన్, కరెంట్ లేక రైతుల ఆత్మహత్యలు ఉండేవని, రాష్ట్రం సాధన అనంతరం కేసీఆర్ సారథ్యంలో కరెంట్,పంట సాగు,మంచి నీళ్లు,రెండువేల పింఛన్ ప్రజలకు అందించి పదేండ్లల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందనన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని వదిలిపెడితే రాళ్లతో కొట్టి చంపండని ప్రజలకు సవాల్ చేసిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్ల పాలనలో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారని తెలిపారు. భవిష్యత్‌లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు,మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల హనుమంతు నాయుడు,పద్మ వెంకటేశ్వర రెడ్డి,అంగడి బసవరాజ్, మోనేష్,రాజారెడ్డి, యూసఫ్,రంగారెడ్డి,పటేల్ జనార్దన్ రెడ్డి, ఆర్.కిషోర్, కురవ పల్లయ్య ప్రేమలత, రవి ప్రకాష్ గౌడ్, వెంకటేష్ నాయుడు, శ్రీరాములు, రామకృష్ణ, మల్లికార్జున్, రజిని బాబు, అవనిశ్రీ, డ్యామ్ శ్రీను, నాగరాజు, వెంకటేష్, నరసింహులు, అంజి, గంగాధర్, రమేష్, రాము, రంగన్న, రాజేష్, గోవిందు, మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ... సెలవు దినాల్లోనూ అందుబాటులో ఐజ తహసీల్దార్ కార్యాలయం



**ఐజ సూర్య న్యూస్ :** సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలు ఆదివారం అంటే సెలవు దినంగా ఉంటాయి. అయితే, ప్రజా సేవలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా ఎన్నికల వంటి కీలక ఘట్టాలలో సెలవులను సైతం పక్కన పెడుతుంది. దీనికి నిదర్శనంగా, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో, ఐజ తహసీల్దార్ కార్యాలయం ఈ ఆదివారం కూడా పనిచేయనుంది. ఐజ తహసీల్దార్ జ్యోతి ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ, మండలం మరియు పట్టణ ప్రజలందరికీ ఈ విషయాన్ని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించబడటానికి ఈ చర్య దోహదపడుతుందని ఆమె వివరించారు. ఆదివారం రోజున ఎన్నికలు జరుగుతున్నందువల్ల, అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం చాలా అవసరం. ఎన్నికల విధులకు సంబంధించిన అత్యవసర పనులు, పర్యవేక్షణ, అలాగే ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు లేదా సందేహాలను వెంటనే పరిష్కరించేందుకు వీలుగా కార్యాలయ సిబ్బంది, అధికారులు అందరూ అందుబాటులో ఉంటారు. ఎన్నికల రోజున ఓటర్లు, అభ్యర్థులు లేదా పోలింగ్ సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఎదురైనా, తక్షణమే పరిష్కారం లభించేందుకు ఈ ఏర్పాటు తోడ్పడుతుంది. కేవలం ఎన్నికల సంబంధిత విధులకే కాకుండా, అత్యవసరంగా ఉండే ఇతర పరిపాలనా పరమైన పనులకు కూడా కార్యాలయం అందుబాటులో ఉంటుంది. ఎన్నికల విధులను పర్యవేక్షించేందుకు తహసీల్దార్ తో పాటు ఇతర కీలక అధికారులు సైతం కార్యాలయంలో ఉండనున్నారు. ఈ ఎన్నికల సమయంలో, ప్రజలు మరియు అభ్యర్థులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేలా చూడాలని తహసీల్దార్ జ్యోతి కోరారు.

## అభ్యర్థులు పంచాయతీకి బకాయి ఉండొద్దు



**లింగాల, సూర్యన్యూస్:** గ్రామపంచాయతీలకు డిసెంబర్ 17న జరుగునున్న మూడవవిడతలో జరిగే ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆయా గ్రామాల పంచాయతీలకు ఏవిధమైన బకాయిలు ఉండరాదని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసే అభ్యర్థులు ఇంటి పన్నులు, నల్ల బిల్లులు బకాయిలు ఉండరాదన్నారు. నామినేషన్తో పాటు గ్రామపంచాయతీ నోడివ్ సర్టిఫికేట్ జతచేయాల్సి ఉంటుందన్నారు. నోడీవ్ సర్టిఫికేట్ ఇవ్వని యెడల నామినేషన్ తిరస్కరణకు గురవుతుందన్నారు. మండలంలో 23 గ్రామ సర్పంచ్ లు, 206 వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఏర్పాటు చేయబడిన 8 క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఎన్నికల షెడ్యూల్ అమలుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. లింగాల, సూరాపూర్, అంబటిపల్లి, రాయవరం, అప్పాయిపల్లి, రాంపూర్, కోమటికుంట,అప్పాపూర్ పెంట కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ కోసం స్టేజీ-1 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల పరిధి లోని గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లను డిసెంబర్ 3 నుంచి 5 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరిక



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెంట్లవెల్లి కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ బైరోజు సుమలత శేషుంధ్రప్రసాద్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీటీసీ బైరోజు సుమలత శేషుంధ్రప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతుంటే సొంత ఇంటికి వచ్చినట్లు ఉంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్, సురేందర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు, మాజీ సర్పంచ్ విజయ్, డైరెక్టర్ రఫీ తదితరులు పాలుగోన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి -బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రాఘుపాల్ అన్నారు.శనివారం పట్టణానికి చెందిన పోలేమోని సతీష్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రఘుపాల్ మాట్లాడుతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి. సూచించారు.ే ఎదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్రశేఖర్ రెడ్డి,బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు సైద ప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామా అభివృద్ధికి కోసం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన డి.ఆర్.విజయ్ కుమార్



**దరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా డి ఆర్ విజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా డి. ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామా అభివృద్ధి కోసం ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామా అభివృద్ధిని కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు ప్రజలు మోసపోకుండా నిజమైన అభివృద్ధి కావాలంటే నాకు అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో నన్ను గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు.

## రిటర్నింగ్ అధికారులకు సామాగ్రి పంపిణీ



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** నేటి నుండి ఆత్మకూరు మండలంలో ప్రారంభం కానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులకు సామాగ్రి పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి తెలిపారు. జూరాల నామినేషన్ కేంద్రానికి రిటర్నింగ్ అధికారిగా రాములు, కత్తెపల్లి కేంద్రానికి శిరీష దేవి, మోట్లంపల్లికి పి రామచంద్రప్ప, పిన్నంచర్లకు సువర్ణదీవి, తిప్పడం పల్లి డి మహేశ్వరన్న, రిజర్వుగా కాళిదాసును ఉంచినట్లు వారు తెలిపారు. నేటి నుండి వారికి కేటాయించిన కేంద్రాల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రేవల్లి సూర్యన్యూస్:** నాగపూర్ గ్రామానికి చెందిన మీదిగేరి మాషమ్మ (70)సం, అనే వృద్దురాలు శనివారం మృతి చెందడం జరిగింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసి గ్రామనికి చెందిన వ్యాపార వేత్త, విషన్ గ్రూప్ అధినేత డా నాగం తిరుపతి రెడ్డి తన ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వాటిని శ్రీనివాస్ రెడ్డి ఇతర గ్రామస్తులు కలిసి మృతురాలి కుమారులు రాములు, పాపులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుర్మయ్య, పాపులు, చంద్రయ్య, నరహరి, ప్రతాప్ రెడ్డి, రాములు, లింగస్వామి, లాలయ్య పాల్గొన్నారు.

## ధరూర్‌లో శ్రీ మూలరాముల పూజలు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు ఆద్య కేశవాచారి స్వగృహంలో ఉత్తరాది మఠం పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామి మూలరాముల పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవాచారి వారి కుటుంబ సభ్యులు భక్తులు స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీ మూల రాముల పూజలు నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని భక్తితో దైవానికి దగ్గర అవ్వాలని తెలిపారు.

## పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పిల్లల పెంపకంలో మహిళలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మాతృమండలి ఆధ్వర్యంలో మహిళా సప్తశక్తి సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, కుటుంబంలో మహిళల పాత్ర, కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేయడం వంటి సంస్కార విలువల గురించి నిర్మల క్షుణ్ణంగా వివరించారు. పురాతన కాలంలో మహిళలు రాణులుగా రాజ్యపాలనలో ఏ విధంగా ముఖ్య పాత్ర పోషించారో రాధిక వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సేవకుల రాజు, ఆచార్యులు, మాతాజీలు, ప్రబోధ కారిణి సభ్యులు తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా దివ్యాంగుల ఆటల పోటీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ల సాధికారత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. జీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉల్లాసం, ఆత్మస్థైర్యం కల్పించడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయిలో నైపుణ్యం చూపాలని ఆకాక్షించారు. జిల్లాలో ప్రతిభ చూపిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జిల్లా తరపున పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దివ్యాంగులు ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొని తమలోని క్రీడా నైపుణ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీవో జయ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహకారంతో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వికలాంగులుఐకమత్యంతో ఆనందంగా పోటీలలో పాల్గొనాలని కోరారు. గెలిచినా..ఓడినా అందరూ సమానమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్. ఆర్.ఓ సాయి, డీ డబ్ల్యు ఓ సిబ్బంది, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, అజీజ్ ఖాన్, కాశప్ప, రాధా, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చిన్న భీమా రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన డికె. స్నిగ్ధ రెడ్డి



**గద్వాల్ సూర్య న్యూస్ :** ఇటీవల మృతి చెందిన నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమారాయుడు చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె స్నిగ్ధ రెడ్డి పరామర్శించారు. చిన్న బీమా రాయుడు మృతి హత్య అని నిర్ధారించిన పోలీసులు నింధితులను అరెస్ట్ చేయాగా, మరి కొంత మంది నిందితులు బయట ఉన్నారని, మిగిలిన నిందితులను త్వరలో పట్టుకొని జిల్లాలో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని జిల్లా పోలీసులను కోరారు. భీమా రాయుడు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెపి నాయకులు ఢిల్లీవాల కృష్ణ, రాజు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రక్తదానం అంటే ప్రానదానమే

### బిజెపి సీనియర్ నేత నాగు రావు నామాజీ, విహెచ్ కార్యదర్శి శివకుమార్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లే నని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. శనివారం భజరంగ్ దళ్ హుతాత్మ దివస్ సందర్భంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాం ప్రారంబించారు. ముఖ్య అతిథి నాగురావు నామాజీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాల న్నారు.మీరు ఇచ్చే రక్తంతో ఎందరి ప్రాణాలని రక్షించ వచ్చని అన్నారు.సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ అద్యక్షుడు శ్రావణ్, ప్రవీణ్, సందీప్, చక్రి, వివెచ్‌పి నాయకులు శివ కుమార్, మురళిభత్తడ్, ప్రభాకర్ ,శివరాయ (బాస్) తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర మరిచిపోని రోజు దీక్ష దీవాస్

- కేసీఆర్ పోరాటంతోనే రాష్ట్ర ఏర్పాటు కల సాకారం
- పదేండ్లలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాం
- గాలిమాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం గారడీ
- నెహ్రూ,ఇందిరా గాంధీ పాలన పరంగా గౌరవిస్తాం..
- విధానపరంగా కాంగ్రెస్ చేసిన మోసాలు ప్రశ్నిస్తాం
- స్థానిక ఎన్నికల్లో ప్రజల తగిన గుణపాఠం తప్పదు
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి








**సూర్య, వనపర్తి ప్రతినిధి :**రాష్ట్ర సాధన ఉద్యమంలో నాడు కేసీఆర్ చేపట్టిన దీక్ష దీవాస్ దేశ చరిత్రలోనే మరిచిపోని రోజుగా మిగిలిపోయిందని మాజి మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం దీక్షాదివస్‌ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో దీక్ష దీవాస్ కార్యక్రమాన్ని నిర్వహించా రు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం 200 ఏండ్లు ఉద్యమం జరిగిందని, ఇందులో 27 ఏండ్లు మహాత్మాగాంధీ పోరాటం చేశారని గుర్తు చేశారు.అదే కోణంలో అరవైఏండ్ల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ 14 ఏండ్ల పోరాటంతో రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైందని చెప్పారు. దశాబ్దాల తరబడి ఉద్యమం చేసి సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ వ్యతిరేకులకు స్థానం లేకుండా చేయాలన్నారు. దేశంలో నాడు పంటల సాగులో అగ్రగామిగా ఉన్న పంజాబ్, హర్యాన లాంటి రాష్ట్రాలకు మించితెలంగాణలో కేసీఆర్‌ముందు చూపుతో మొదటి స్థానంలో నిలిపారన్నారు. ఏనాడూ ప్రజలకు కేసీఆర్ ఒట్టిమాటలు చెప్పలేదని, అమలు కాని హామీలు ఇవ్వలేదని ప్రజలందరి మేలు కోసం పరితపించి పనిచేశారన్నారు.కేసీఆర్ చేపట్టిన ఉద్యమంలో విద్యార్థులంతా రోడ్లపైకి వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు.రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీనామాలు చేయమంటే కాంగ్రెస్, టీడీపీ నాయకులు పారిపోయారని మండిపడ్డారు .జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ నుంచి నేను మాట్లాడిన తర్వాత కాంగ్రెస్ నుంచి చిన్నారెడ్డి, మల్లు రవికి అవకాశం ఇచ్చిన కొత్తగా మాట్లాడమనే సరికి కూర్చున్నారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక గారడీ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని..కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు ఎప్పటికి మర్చిపోరని అన్నారు. జూబ్లీహిల్స్ లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ నాయకులు భ్రమలో ఉన్నారని.. కానీ స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు.

**లక్ష తప్పుడు పోస్టులు పెట్టిన బెదరను :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే సోషల్ మీడియాలో వ్యక్తి గత దూషణలు పెట్టిస్తున్నారని, అలాంటి లక్షలు పోస్టులు సోషల్ మీడియాలో పెట్టిన భయపడే ప్రసక్తేలేదని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు.నెహ్రూ,ఇందిరా గాంధీ పాలన పరంగా గౌరవిస్తామని... విధానపరంగా 7వేల మంది తెలంగాణ పిల్లల మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తామని అన్నారు.ఏడాదిలో 2లక్షల ఉద్యోగాల ఇస్తామన్నా మాటేమిటని?.. కాంగ్రెస్ పాలనలో 700మంది రైతులు ఆత్మహత్యలు, 60మంది చిన్నారులు హాస్టళ్లలో అనారోగ్యంతో మృతి చెందారని..పనికిమాలిన హామీలు ఎందుకు ఇచ్చారని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేకత మూ టగట్టుకున్నదని, ఇంతలా దిగజారిన పార్టీని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు.ఎటు చూసినా.. ఏ వర్గం వారిని కదిలించినా ప్రజాగ్రహం పెల్లుబికుతున్నదన్నారు.నిత్యం అప్పులు చేశారని చెబుతున్న కాంగ్రెస్, నెరవేర్చలేని హామీలు ఎందుకు ఇచ్చారని మండిపడ్డారు.నిత్యం అబద్ధాలతో పాలన సాగిస్తున్నారని, గాలి మాటలతో గారడీ చేస్తూ తప్పుదోవపట్టిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇక ఎన్ని చెప్పినా నమ్మే స్థితిలో లేరన్నారు.ముందుగా కేసీఆర్ చిత్రపటానికి నిరంజన్ రెడ్డి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో నాయకులు రమేశ్‌గౌడ్, వాకిటి శ్రీధర్, కురుమూర్తియాదవ్, లక్ష్మారెడ్డి, కృష్ణానాయక్, అశోక్, జాత్రునాయక్, గులాం ఖాదర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- సాదరంగా ఆహ్వానించిన మాజి మంత్రి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, గత బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు.మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్య%శ%లో పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి స్వాతి, హరికుమార్ రెడ్డి, యాదిరెడ్డితో పాటు 200మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.అదేవిధంగా అంకాయపల్లి తాండా నుండి మొత్యా నాయక్, చంద్రు, బుచన్న, నాగరాజుతో పాటు 100మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కేసిఆర్‌ని ఓడించి తప్పు చేశామని అనుకుంటున్నారని, నమ్మి పార్టీలోకి వస్తున్న అందరినీ సముచిత స్థానం కల్పించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అంచన్ పల్లి గ్రామ సర్పంచి ఏకగ్రీవం



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం అంచన్ పల్లి గ్రామం సర్పంచిగా చెన్నారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 6 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన చెన్నారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు పార్టీలకతీతంగా అందరూ కలిసి ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, కొమిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాలయ్య, వెంకన్న గౌడ్, భగవంతు రెడ్డి,ర్యాకం కేశవులు, గుముడాల చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జేఐహెచ్ ఊట్కూర్ యూనిట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం



**ఊట్కూర్ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా జమాతే ఇస్లామీ హింద్ ఊట్కూర్ యూనిట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ?ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ మన్సూర్ అలీ మరియు ఊట్కూర్ యూనిట్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ పాటు ఇంతియాజ్, సాదత్ ఖాన్, మహబూబ్ పాషా, మౌలాలీ, వాకర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ?ఈ పంపిణీ కార్యక్రమంలో 15 మంది ముస్లిమేతరులకు మరియు 30 మంది ముస్లిములకు దుప్పట్లను అందజేశారు. మొత్తం 45 మందికి దుప్పట్లు పంపిణీ చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దీక్షా దివస్ సందర్భంగా ఐజలో తెలంగాణ తల్లికి నివాళి

- కేసీఆర్ పోరాటాన్ని గుర్తుచేసుకున్న బీఆర్ఎస్ నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య కారణంగా నిలిచిన చారిత్రక ఘట్టం 'దీక్షా దివస్'ను ఐజ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు మరియు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా సమన్వయకర్త కురువ పల్లయ్య పాల్గొన్నారు. వారు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, రాష్ట్ర సాధనలో అమరులైన విద్యార్థులు మరియు ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో 2009, నవంబర్ 29వ తేదీకి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అదే రోజున చేపట్టిన నిరాహార దీక్ష, ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిందని తెలిపారు. కేసీఆర్ దీక్ష యావత్తు తెలంగాణ సమాజాన్ని కదిలించి, ఉద్యమాన్ని రణరంగంగా మార్చిందని, ఫలితంగా కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించి రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడేలా చేసిందని అన్నారు. మొదట కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేసినప్పటికీ, ఆ తరువాత సకల జన సమ్మె ద్వారా ప్రజలు భాగస్వామ్యం కావడం, మరియు ఎంతో మంది విద్యార్థులు అమరులవడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు గుర్తు చేశారు. అందుకే, కేసీఆర్ నిరాహార దీక్షను, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను, ముఖ్యంగా విద్యార్థుల అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం నవంబర్ 29వ తేదీని దీక్షా దివస్గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ దీక్షా దివస్‌లో భాగంగానే ఐజలో తెలంగాణ తల్లికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగార్జున, రాజు, నరేష్, రమేష్ తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొని తమ నివాళులు అర్పించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757